రోజా

టెంపోరావ్

పన్నెండు దాటింది. ఇంట్లో అందరూ గాఢనిద్రలో వున్నారు.

ముందు తలుపుమీద కొట్టిన చప్పుడు విని రామూ, తల్లీ లేచారు.

"ఏమిట్రా ఆ చప్పుడు?" అంది తల్లి.

చప్పుడు యింకా యెక్కువైంది. ఎవరో తలుపును విరగ్గొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. సందేహంలేదు.

రామూ తన చెల్లెల్ని లేపాడు. ఆమె కళ్ళు తెర్చి అతడివంక చూసింది.

"రోజా, దొంగలు, లే!" అన్నాడతను.

వులిక్కిపడుతూ ఆమె లేచి కూర్చుంది.

"దగ్గరలో యిళ్ళు లేవు. వెనకవైపు నుంచి నువ్వు పరుగెత్తుకెళ్ళు రాజు గారి యింటికి. ఆయన్నీ, మరికొందర్నీ రమ్మను!" అన్నాడు రామూ.

ముందా తలుపుపై గడియ మేకులు వూడి కింద

పడ్డాయి. బలంగా అటువైపు నుంచి తోస్తున్నారు.

తలుపు పగిలింది.

"భయంగా వుంది, అన్నయ్యా" అందామె.

ఇంకా ఆలస్యం చేస్తే తలుపు పగిలి, కిందపడి వాళ్ళు లోపలకు వస్తారు. అప్పుడు తనేమీ చెయ్యలేడు. రామూ ఆలోచిస్తున్నాడు.

వెనుక గుమ్మం దగ్గరకు ఆమెను రామూ లాక్కెళ్ళాడు. తటాలున తలుపు తెర్చాడు.

బయట నిలబడిన ఆకారాన్ని చూసి ఆమె త్రుళ్ళిపడింది.

ఖాకీ నిక్కర్, నీలం బనీనులో వున్నాడో వ్యక్తి. మాస్కు ధరించాడు. చేతిలో లావుపాటి కర్రుంది.

"మేం గుడ్డోళ్ళం కాదు!" అర్చాడతను.

రామూ అతడితో కలియబడ్డాడు. ముందు తలుపు నేలకూలిన చప్పుడు భయంకరంగా వినపడింది.

కర్రతో రామూ తలమీద గట్టిగా కొట్టాడతను. అరుస్తూ రామూ నేలమీద పడిపోయాడు. తల నుంచి రక్తం కారుతోంది.

రోజా గబగబా పరుగెడుతోంది.

"ఆగు పిల్లా!" మాస్కు ధరించిన మనిషి అర్చాడు.

ఆమె ఆగలేదు. ఆగితే అన్నయ్య గతి తనకూ పట్టొచ్చు. ఆమె యింకా వేగంగా పరుగెత్తసాగింది.

వెనుకనే పరుగెత్తాడతను. కొంత సేపట్లో ఆమెను పట్టుకున్నాడు. అతడు ఆయాసంతో ఒగురుస్తున్నాడు.

కోపంగా రెండుసార్లు చంపలమీద కొట్టాడతను. ఆమె యేడ్వసాగింది.

"నా మాట వినకుండా పరుగెత్తుకు పోతున్నావా?

నిన్నిక్కడే బలాత్కరిస్తాను!"

ఆమెను తోశాడతను. మొక్కల పక్కనే గడ్డినేల మీద పడిందామె. ఆమెమీదకు వాలాడతను.

"నన్నేమీ చెయ్యకు! కావలిస్తే నా నగలు నీకిచ్చేస్తాను" అందామె.

"వాటిని వదుల్తానా?" అన్నాడతను వ్యంగ్యంగా నవ్వుతూ.

అతడామె దుస్తులను పీకేసి పక్కన పడేశాడు. ఆమె గోళ్ళతో అతడిని గీకింది. సాయశక్తులా యుద్ధం చేసింది. చివరికి నిస్సహాయంగా అతడి కామానికి బలయిపోయింది.

ఇంట్లోని లైట్లు వెలుగుతున్నాయి. రోజా తల్లిని వాళ్ళు భయపెడ్తున్నారు.

"డబ్బు, నగలు అన్నీ యిచ్చేయి!" అర్చాడు ఒకతను.

"నా భర్త లేరు. నా కూతురు పెళ్ళికుంది. మేం ధనవంతులం కాదు. మమ్మల్ని ఏంచేయకండి" అందామె కన్నీళ్ళతో.

"నీ కన్నీటి కథ వినడానికి మేం రాలేదు" అన్నాడొకడు.

ఇద్దరూ ఆమెను చితకబాదారు. రక్తం మడుగులో ఆమె కిందపడిపోయింది. పక్క గదిలోకి కొందరు దూరారు. పెట్టెలను, బీరువాను సోదా చేశారు. కావలసినదంతా ఒక సంచిలో వేసుకొని బయటకొచ్చారు.

"ఇంక పోదాం" అన్నాడు నాయకుడు.

అందరూ బయటకు నడిచారు. వరండామీద వదిలి వేసిన పంచలను కట్టుకున్నారు. చొక్కాలు తొడు

డుక్కున్నారు. మాస్కులను ఒక సంచిలో పడేశారు.

"నాగూ యేడీ?" అన్నాడు నాయకుడు.

"వెనకవైపు కాపలా కాస్తూ వుండుండాలి!"

"వాడిని పిలు!"

కాస్సేపట్లో నాగూ వచ్చాడక్కడికి. నిక్కరుమీద పంచకట్టుకుని, చొక్కా వేసుకున్నాడు.

"ఆ పక్కన యిళ్ళున్నాయి. కాలవవైపు నుంచి పోదాం" అన్నాడు నాయకుడు.

అందరూ కాలువవైపు వేగంగా వెళ్ళిపోయారు.

నూరు మీటర్ల దూరంలో వున్న యిళ్ళలోని వాళ్ళకు చప్పుళ్ళు వినబడ్డాయి. కొందరు లేచారు. కొందరు దుప్పట్ల కిందకు దూరి పడుకున్నారు.

రామరాజు యింట్లో లైట్లు వెలుగుతున్నాయి. అతడి ముగ్గురు కొడుకులూ హాల్లోకొచ్చారు.

"రామూ యింట్లో లైట్లు వెలుగుతున్నాయి. పదండి, యేమయిందో చూద్దాం" అన్నాడు రామరాజు.

తండ్రీ, కొడుకులూ కర్రలు పట్టుకొని రామూ యింటి వైపు నడిచారు.

2

చుట్టూ చీకటి. గడ్డిమీద వాళ్ళు మెల్లిగా కదులుతున్నారు.

"పామేదో యింట్లోకి దూరిందేమో!" అన్నాడు శివరాజు, రామరాజు మూడో కొడుకు.

శివరాజు, రామూ ఒక కంపెనీలో పనిచేస్తున్నారు. ఇద్దరూ పనిలో చేరి యింకా ఆరునెలలు కాలేదు.

ముందు హాల్లోకి వాళ్ళు ప్రవేశించారు. రోజా తల్లి రక్తం మడుగులో పడుంది.

"పాపం, పార్వతమ్మ!" అన్నాడు రామరాజు.

వెనుక తలుపులు తెర్చి వున్నాయి. గుర్రాజు అటు వెళ్లాడు. గుమ్మం బయట పడున్న రామూను చూసి అర్చాడు.

"రామూ యిక్కడ పడున్నాడు!"

నరసింహరాజు వెనుక వెతికాడు. కడ్డి నేలమీద నగ్నంగా పడున్న రోజాను చూసి అతడు త్రుళ్ళిపడ్డాడు. ఆమె ఒంటిమీద గుడ్డలు పడేసి, రోజాను అతడు మోసుకెళ్ళి హాల్లో పడుకోబెట్టాడు.

రామరాజు ఆమెవైపు చూశాడు. మొహంమీద నీళ్ళు చల్లాడు. కాస్సేపట్లో ఆమె కళ్ళు తెర్చింది.

"ఏమైంది?" అడిగాడు రామరాజు.

జవాబిచ్చే స్థితిలో లేదామె.

రామరాజు తన కొడుకులవంక చూశాడు.

"గుర్రాజూ, నువ్వు మోటర్ బైక్ మీద వెళ్ళి ఆటోనో, టాక్సీనో తీసుకురా. వీళ్ళను హాస్పిటల్లో చేర్చాలి" అన్నాడు రామరాజు.

"నేను పోలీసు రిపోర్టిస్తాను, నాన్నా" అన్నాడు నరసింహరాజు.

దాహం వేస్తోందని రోజా సంజ్ఞ చేసింది. కుండలోని నీళ్ళను ఆమెకు యిచ్చాడు శివరాజు.

గుర్రాజు, నరసింహరాజు వెళ్ళిపోయారు. రెండు గ్లాసుల నీళ్ళు తాగి రోజా హాల్లోని వాళ్ళవైపు చూసింది. ఆమె చూపును గమనించి తండ్రీ, కొడుకూ బయటకు నడిచారు.

పైన కప్పిన దుస్తులను ఆమె సరిగ్గా కట్టుకుంది. హాల్లో పడున్న తల్లివైపు చూసి యేడ్వసాగింది.

రామరాజూ, కొడుకూ లోపలకు వచ్చారు.

"ధైర్యం తెచ్చుకోవమ్మా! ఏడిస్తే ఏం లాభం!" అన్నాడు రామరాజు.

ఇంటిముందు టాక్సీ ఆగింది. పార్వతమ్మనీ, రాముణ్నీ మోసుకెళ్ళి టాక్సీలో పడుకోబెట్టారు.

"హాస్పిటల్‌కూ నువ్వూ వెళ్ళడం మంచిదమ్మా!" అన్నాడు రామరాజు.

"ప్రస్తుతం వెళ్ళక్కర్లేదు" అందామె.

టాక్సీ కదిలింది. గుర్రాజు మోటర్ బైక్ మీద టాక్సీ వెనకనే వెళ్ళాడు.

సైకిల్ మీద వెళ్ళిన నరసింహరాజు తిరిగివచ్చాడు.

"పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు యిచ్చాను. వాళ్ళు వస్తామన్నారు" అన్నాడతను.

రామరాజు సూటిగా కోడలివంక చూశాడు.

"ఏం జరిగిందమ్మా?"

"బందిపోటు దొంగలు యింటిమీద దాడిచేశారు. అంతా వూడ్చుకు పట్టుకుపోయారు" అందామె.

"నువ్వు వెనక ఎందుకు పడున్నావు?"

"వెళ్ళి మిమ్మల్ని పిలవమన్నాడు అన్నయ్య. కాని ఒక బందిపోటు నాకు అడ్డుపడ్డాడు. నన్ను బలాత్కరించి, నా నగలు ఒల్చుకుని పట్టుకుపోయాడతను. లేవలేక నేనలాగే పడివున్నాను. చల్లటి గాలిలో నిద్రపట్టేసింది" అందామె.

"ఈ యింట్లోకి వెళ్ళొద్దని నేనెంత చెప్పినా నీ అన్న వినలేదు. తక్కువ అద్దె అని మీరు దిగారు. యిలా ఏకాంతంగా వున్న యిళ్ళమీదకే విరుచుకుపడ్తారు బందిపోటు దొంగలు" అన్నాడు రామరాజు.

రోజా పక్క గదిలోకి వెళ్ళింది. అన్నీ చిందర వందరగా పడున్నాయి.

"రాజుగారూ అంతా యెత్తుకుపోయారు. అమ్మ బంగారం నగలు లేవు. రొఖ్ఖంగా దాచినదంతా పోయింది" అందామె.

పోలీస్ జీప్ బయట ఆగింది. ఇన్ స్పెక్టర్ నాయర్, నలుగురు కానిస్టేబుళ్ళు కిందకు దిగారు.

ఇన్ స్పెక్టర్ కి యెదురుగా వెళ్ళాడు రామరాజు.

"నమస్కారం సార్" అన్నాడతను.

"ఏమైంది మీ యింట్లో?" అడిగాడు యిన్ స్పెక్టర్.

"ఈ యిల్లు నాది కాదు సార్. రాముది. వీళ్ళిద్దరూ నా కొడుకులు. మేమే పోలీసు రిపోర్టిచ్చాం" అన్నాడు రామరాజు.

ఇన్ స్పెక్టర్ నాయర్ హాల్లో యిటూ అటూ తిరిగాడు. గచ్చు నేలమీదున్న రక్తం మరకలను అతడు గుర్తించాడు.

"ఎవరికైనా దెబ్బలు తగిలాయా?" అడిగాడు యిన్ స్పెక్టర్.

"రాముకీ, అతడి తల్లికీ బాగా దెబ్బలు తగిలాయి. వాళ్ళను సమీపంలో వున్న హాస్పిటల్ కి టాక్సీలో పంపాను. రాము చెల్లెలు రోజామాత్రం వుందిక్కడ" అన్నాడు రామరాజు.

ఇన్ స్పెక్టర్ గోడవారగా నిలబడిన రోజావంక చూశాడు. ఆమె వయస్సు యిరవై యేళ్ళు వుండొచ్చు. చాలా అందమైన యువతి. బి.ఎ. ఫైనలియ్యర్ లో వుంది.

"మిస్ రోజా! జరిగినదంతా చెప్పండి?"

"నేను నిద్రలో వున్నాను. అన్నయ్య నన్ను లేపాడు. వెనకవైపు నుంచి పరుగెత్తికెళ్ళి రామరాజు గారితో చెప్పమన్నాడు. కాని అంతవరకూ నేను వెళ్ళలేకపోయాను. ఒక బందిపోటు నా వెనకబడ్డాడు. నన్ను చెరచి, నా నగలు పట్టుకుపోయాడు, అటుపైన నేనీ హాల్లో మేల్కొన్నాను" అందామె.

"ఎంతమంది వచ్చారు?"

"చాలామంది వచ్చుండాలి. నే నొకడి చేతుల్లో యిరుక్కుపోయాను. వాళ్ళందర్నీ చూసే అవకాశం నాకు లేదు" అందామె.

"ఎంత పోయివుంటుందో చెప్పగలరా?"

"నా ఒంటిమీద వుండే నగలు పోయాయి. మొత్తం నాలుగుకాసుల విలువైన నగలు నావి. నా పెళ్ళికోసం అమ్మ తన నగలు దాచింది. ఇరవై కాసులు పైన వుంటుంది విలువ. అన్న రొఖ్ఖంగా ఐదారువేలు దాచాడు. అంతా పోయింది" అందామె విచారాన్ని ప్రకటిస్తూ.

"మారుమూల నున్న యీ యింట్లో మీరు వుండడం విచిత్రంగా వుంది" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"అన్నయ్యకు తక్కువ అద్దెలో యిల్లు కావాలి. ఈ యిల్లు మాకు దొరికింది. అన్నయ్యకు పోలీసు డిపార్టుమెంట్ మీద నమ్మకం యెక్కువ. ఏ దొంగల్నీ యిటు వైపు పోలీసులు రానివ్వరని అన్నయ్య నమ్మకం" అందామె.

"సాధారణంగా యిటువైపున బందిపోటు దొంగల దాడులు లేవు. ఇదే మొదటిసారి. ఇటుపైన యీ ప్రాంతంలో పోలీసులు గస్తీతిరిగేటట్లు నేను చూస్తాను" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

రామరాజు టైమ్ చూశాడు. రెండు కావస్తోంది. ఒక కానిస్టేబుల్ని దగ్గరకు రమ్మన్నాడు ఇన్‌స్పెక్టర్.

"బీరువా, పెట్టెలమీద వేలిముద్రలు వుండొచ్చు, చూడమని లతీఫ్‌తో చెప్పు" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

నలువైపులా తిరిగి అంతా పరీక్షించాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

"ఇంకా ఏమైనా చెప్పాలా?" అడిగాడు రోజా వంక చూస్తూ.

"నల్లతాడుకు కట్టిన యీ రాగిబిళ్ళను అతడి నుంచి నేను లాక్కున్నాను. దాన్ని గురించి అతడు మర్చిపోయాడు. ఇది మీకు వుపయోగపడుతుందేమో, చూడండి" అందామె.

రోజా యిచ్చిన రాగిబిళ్ళను తీసుకుని అతడు పరీక్షగా చూశాడు. బిళ్ళ మధ్యలో కొంగ బొమ్ముంది.

ఇన్‌స్పెక్టర్ నాయర్ విజిల్ వేశాడు.

"ఇది చాలా వుపయోగం—మరాఠీ బందిపోటు ముఠాకు చెందినవాళ్ళు యిటువంటి బిళ్ళలను మెళ్ళో కట్టుకుంటారు. ఆ ముఠా నాయకుడు సదోకర్. వాళ్ళ కోసం వెతుకుతాం" అన్నాడు ఇన్‌స్పెక్టర్ వుషారుగా.

ఇన్‌స్పెక్టర్ నాయర్ జీపువైపు నడిచాడు. ఇంటి ముందు నిలబడి నలువైపులా చూశాడు. ఎడంవైపున కొంత దూరంలో ఎన్నో యిళ్ళు వున్నాయి.

"అదే అవ్వాయి నగర్, నేనుండే కాలనీ" అన్నాడు రామరాజు.

ఇన్‌స్పెక్టర్ వెనకవైపుకు చూశాడు. ఎత్తుగా గడ్డి మొక్కలున్నాయి.

"అటువైపు మురికికాలువ వుంది, సార్!" అన్నాడు

రామరాజు.

"వాళ్ళు అటే పోయి వుండాలి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఇన్‌స్పెక్టర్ జీపులో కూర్చున్నాడు.

"మీరిక్కడే వుండండి. హాస్పిటల్‌కి వెళ్ళి వాళ్ళను చూసివస్తాను" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"క్లీల్యాక్ హాస్పిటల్లో చేర్చమన్నాను వాళ్ళను" అన్నాడు రామరాజు.

జీపు కదిలింది. రామరాజు, కొడుకులు హాల్లోకి నడిచారు.

3

రాత్రి కరిగిపోతోంది. లతీఫ్, మరో కానిస్టేబుల్ పడగ్గదిలో వేలిముద్రలకోసం వెతుకుతున్నారు.

రామరాజు చాపమీద కూర్చున్నాడు. సోజామీద చెయ్యి వేశాడు.

"ఏమేం గాభరాపడకమ్మా! అన్నయ్యా, అమ్మా వచ్చేస్తారు" అన్నాడతను.

ఇంటి బయట ఒక కానిస్టేబుల్ పచార్లు చేస్తున్నాడు.

"తిరిగొచ్చిందాకా యేమవుతుందో చెప్పలేం," అందామె.

"గుర్రాజు వస్తే పరిస్థితి మనకు తెలుస్తుంది. ఇంత సేపు యేం చేస్తున్నాడో!" అన్నాడు రామరాజు.

"నేను ఫోన్ చేసి కనుక్కుని వస్తా నాన్నా" అన్నాడు నరసింహరాజు.

"ఇంత రాత్రివేళ ఎవరూ రిసీవర్ ఎత్తరు" అన్నాడు రామరాజు.

"మనం రాత్రంతా యిలాగే వుండాలిగా! నాకో టీ కొట్టు తెలుసు. రాత్రీ పగలూ అది తెరచి వుంటుంది. నే నక్కడికి వెళ్ళి హాట్ టీ తెస్తాను" అన్నాడు నరసింహరాజు.

"వెంటనే పట్రా" అన్నాడు తండ్రి.

నరసింహరాజు తన సైకిల్ మీద హుషారుగా వెళ్ళిపోయాడు.

బయటనున్న కానిస్టేబుల్ ఒక కర్రను హాల్లోకి తెచ్చాడు.

"ఇది గడ్డి మొక్కల మధ్య పడుంది" అన్నాడు కాన్‌స్టేబుల్.

"నన్ను పట్టుకున్నతని చేతిలో అటువంటి కర్ర వుంది" అంది రోజా.

ఆ కర్రను కాన్‌స్టేబుల్ లతీఫ్‌కి యిచ్చి బయటకు పోయి మళ్ళా పచార్లు చేయసాగాడు.

సైకిల్ బెల్ మ్రోగింది. నరసింహరాజు రెండు ఫ్లాస్కులలో టీ తెచ్చాడు. అందరికీ గ్లాసుల్లో పోసి యిచ్చాడు.

"నువ్వు తాగరా!" అన్నాడు తండ్రి.

"నే నక్కడ వేడిగా రెండు కప్పుల టీ తాగేసి వచ్చాను" అన్నాడతను.

"క్లవర్ ఫెలో!" అన్నాడు శివరాజు.

ఇన్‌స్పెక్టర్ జీపు యింటిముందు ఆగింది. వెనకనే వచ్చింది గుర్రాజు మోటర్ బైక్.

అందరూ బయటకు పరుగెత్తారు. రోజా ఇన్‌స్పెక్టర్ వంక ఆత్రంగా చూసింది.

"అమ్మా, అన్నయ్యా యెలా వున్నారు?" అర్చిం

దామె.

ఇన్ స్పెక్టర్ నాయర్ ఆమె ముందుకు నడిచాడు.

"సారీ, మిస్ రోజా. ఐ హేవ్ బాడ్ న్యూస్!" అన్నాడతను.

"ఎంత బాడ్?"

"వెరీ వెరీ బాడ్! అన్నయ్య టాక్సీలోనే మరణించాడు. మీ అమ్మ హాస్పిటల్లో మరణించింది" అన్నాడు ఇన్ స్పెక్టర్.

రోజా ఏడ్వలేదు. ఏడ్వడానికి ఆమె కళ్ళల్లో నీళ్ళు లేవు. డబ్బుకోసం మనిషి మరో మనిషికి చేసే అన్యాయాన్ని ఆమె కళ్ళారా చూసింది. ఆమె హృదయం పాషాణం అయిపోయింది.

ముందు వరండామీద ఆమె అలాగే కూర్చుండి పోయింది.

"మిస్ రోజా, బి బ్రేవ్!" అన్నాడు ఇన్ స్పెక్టర్.

ఈ లోకంలో తను ఒంటరిదై పోయింది. అమ్మ, అన్నయ్య క్షణంలో మరో లోకానికి యెగిరిపోయారు.

అదే రాత్రి ఎనిమిదింటికి భోజనాలు చేస్తూన్న సన్నివేశం ఆమెకు గుర్తుకొచ్చింది.

"బి.ఎ. పూర్తవగానే ఆమె ప్రేమించిన సాగర్ కి యిచ్చి చెల్లి పెళ్ళి చేసేస్తానమ్మా. అందుకు కావలసిన డబ్బు కూడబెడుతున్నాను. త్వరలో నా జాబ్ కన్ ఫర్మ్ అవుతుంది. అటు పైన మనకు బెంగలేదు" అన్నాడు అన్నయ్య రాము.

అన్నయ్య కలలన్నీ మట్టిలో కల్సిపోయాయి!

రామరాజు ఆమెను లేవదీసి చాపమీద కూర్చోబెట్టాడు.

"మిస్ రోజా, మేం వెళ్తున్నాం. రేపు మళ్ళా వస్తాను" అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

పోలీస్ జీపు వెళ్ళిపోయింది. మరోగంటలో తెల్లారు తుంది. మరో రోజు ఉదయిస్తుంది. బందిపోటు దొంగలు మళ్ళా యే యింటిమీదకో దాడి చేస్తారు!

ఇటువంటి ఆలోచనలు ఆమె మెదడులో తిరుగు తున్నాయి.

రామరాజు ఆమె చెయ్యి పట్టుకున్నాడు. "రోజా, మా యింట్లో వుండు. వెళ్దాం పద!" అన్నాడతను.

ఆమె నవ్వింది.

"రాజుగారూ, ఇటుపైన నాకే భయమూ లేదు. పోగొట్టుకోడానికన్నీ పోయాయి. ఇటుపైన దోచుకోడానికి వాళ్ళకేమీ లేదు. చీకూచింతా లేకుండా యిటుపైన నేను యిక్కడే వుండగలను" అందామె.

"మేం వెళ్తాం. పొద్దుటే నేను కాఫీ పంపుతాను" అన్నాడతను.

"వెళ్ళండి. పొద్దుటే కాఫీ పంపకండి. నేను మెలకువగా లేకపోవచ్చు. ప్రశాంతంగా నిద్ర పోవాలనిపిస్తోంది, యీ లోకానికి దూరంగా!" అందామె.

రామరాజు, కొడుకులు వెళ్ళిపోయారు.

"తలుపు మూసుకో!" అన్నాడు రామరాజు అలవాటుమీద.

ముందు తలుపు ముక్కలై పడుంది. తలుపులు తెర్చి వుండవలసిందే. మూయడం సాధ్యంకాదు.

ఆమె చాపమీద హాల్లో పడుకుంది.

కాస్సేపట్లో ఆమె గాఢ నిద్రలోకి జారిపోయింది.

వెనక తలుపులు తెరిచివున్నాయి. ఆమెకు భయం లేదు. రోజా హాయిగా నిద్రపోతోంది.

4

పత్రికలు లేకపోతే ప్రభుత్వం యెన్నో సంఘటనలను తుడిచిపారేస్తుంది. పత్రికల మూలంగా ప్రభుత్వం కళ్ళు తెరుచుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.

బందిపోటు దొంగల దాడి గురించి "ఇండియన్ ఎక్స్ప్రెస్" మొదటి పేజీలో వివరంగా రాయబడింది. ఏకాంతంగా వున్న ఆ యింటి ఫోటో కూడా ముద్రించబడింది.

తమిళ దినపత్రికలు, తదితర పత్రికలు యీ దాడిని గురించి విశేషంగా రాశాయి.

తమిళనాడు రాష్ట్రమంతటా యీ దాడి గురించి ప్రజలకు తెలిసిపోయింది.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నుంచి డి.ఎస్.పీల వరకూ అందరూ అక్కడకు వెళ్ళి మిస్ రోజాను కల్సుకున్నారు.

టి. వి. లో కూడా యీ దాడి గురించి న్యూస్‌లో చెప్పారు.

ప్రజలందరుకూ మిస్ రోజామీద సానుభూతి విశేషంగా యేర్పడింది.

రోజా హాల్లో చాపమీద కూర్చుని వుంది. అనేక పత్రికల విలేఖర్లు ఆమెను కల్సుకుని, మాట్లాడి పోతున్నారు.

ఆ రోజు శనివారం. పొద్దుటే నాలుగు పోలీసువాన్లు అక్కడికొచ్చాయి. రెండువందలమంది సాయుధ పోలీసులు మిస్ రోజా యింటి సమీపంలో దిగారు.

"ఇదంతా యెందుకో?" అన్నాడు రామరాజు.

"పత్రికల్లో నా గురించి యెంతో రాశారుగా! మొత్తం లేనా వస్తున్నారేమో!" అంది మిస్ రోజా.

సరిగ్గా పదింటికి అంబాసిడర్ కారు యింటి ముందు ఆగింది. ముఖ్యమంత్రి ఎమ్.జి.ఆర్, ఆయన భార్య జానకి కారులోంచి దిగారు.

మిస్ రోజా ముందు వరండామీద నిలబడి వాళ్ళకు నమస్కరించింది.

ఎమ్.జి.ఆర్. ఆమెను ఆప్యాయంగా కౌగలించుకున్నారు.

"నీ దగ్గరవాళ్ళందర్నీ కోల్పోయినందుకు నేను చాలా విచారిస్తున్నాను" అన్నాడాయన.

ఆమె ఏడ్వలేదు. శూన్యంలోకి చూస్తున్నట్లు వాళ్ళ వంక చూసింది.

"ముఖ్యమంత్రి ఫండ్ లోంచి నీకు పదివేలు యిస్తాను. పైసా ఖర్చు లేకుండా నిన్ను ఎమ్.ఎ.దాకా చదివిస్తాను" అన్నారు ఎమ్.జి.ఆర్.

ఆయనవైపు ఆమె ప్రేమతో చూసింది. "చాలా థాంక్స్, సార్!" అందామె.

"ఇక్కడికి దగ్గరగా ఒక కొత్త పోలీసుస్టేషన్ పెడుతున్నాం. ఇటువైపున యిలాంటి దాడులు జరగవు" అన్నారు ఎం.జి.ఆర్.

"మీ ఆరోగ్యం యింకా బాగాలేదు. మీరు యింత దూరం నా కోసం వచ్చినందుకు నేను చాలా విచారిస్తున్నాను" అందామె.

"అలా అనకమ్మా! ఈ రాష్ట్రంలో అందరూ నాకు ఆప్తులే!" అన్నారు ఎమ్.జి.ఆర్.

"మీకు నా ధన్యవాదాలు, సార్!" అందామె.

ముఖ్యమంత్రి ఎం.జి.ఆర్, ఆయన భార్య జానకి అంబాసిడర్ కార్లో కూర్చున్నారు. పోలీసు ఆఫీసర్ తలుపు మూశాడు.

ముఖ్యమంత్రి కారు వెళ్ళిపోయింది. వేలాది ప్రజలు తమ యిళ్ళకు తరలిపోయారు.

రామరాజు ఆమెవైపు చూశాడు.

"ఇటుపైన నువ్వు యేం చేయదల్చావమ్మా?" అడిగాడు రామరాజు.

"నాకే తెలియదు సార్!" అందామె.

"ముఖ్యమంత్రి ఎం.జి.ఆర్. నీకు యెంతో చేస్తానన్నారు!"

మిస్ రోజా వ్యంగ్యంగా నవ్వింది.

"రోజా, అయిందేదో అయిపోయింది. అదంతా విధి. ఎవ్వరూ ఆపలేరు. నువ్వు యిప్పుడు నీ భవిష్యత్తు కోసం పాటుపడాలి" అన్నాడు రామరాజు.

"చూద్దాం" అంది రోజా.

"నువ్వు క్షేమంగా వుండాలమ్మా, యెల్లప్పుడూ" అన్నాడు రామరాజు.

5

రోజా పార్కులో సాగర్ని కల్సుకుంది. ఇద్దరూ సిమెంట్ సోఫామీద పక్క పక్కనే కూర్చున్నారు.

"జరిగిన దానికి నేను చాలా విచారిస్తున్నాను" అన్నాడు సాగర్.

ఆమె కళ్ళమ్మట నీళ్ళు జలజల కారాయి.

"సాగర్! మన పెళ్ళి విషయం ఏమంటావు?" అడిగిందామె.

ఆమెవంక సాగర్ నవ్వుతూ చూశాడు.

"ఆ బందిపోటు దొంగ యెవరో నిన్ను రేప్ చేశాడని పత్రిక లన్నిటిలో వచ్చింది. అమ్మా, నాన్నా పత్రికలన్నీ చదువుతారు. ఇంత జరిగాక వాళ్ళు మన పెళ్ళికి ఒప్పుకోరు" అన్నాడతను.

"వాళ్ళ విషయం వదిలేయి. నువ్వు ఒప్పుకుంటావా?" ప్రశ్నించిందామె.

సాగర్ జవాబివ్వలేదు. ఇటూ, అటూ చూస్తూ వుండిపోయాడు.

"చెప్పు సాగర్!" అందామె.

"ఏం చెప్పమంటావు?" అడిగాడతను.

"నన్ను ప్రేమిస్తున్నావా? నన్ను పెళ్ళాడ్తావా?" అ"గిందామె.

సాగర్ సిగరెట్ వెలిగించాడు. పొగను పీల్చి ఆమె వైపు వదిలాడు.

"రోజా, నీ శీలం పోయింది. నిన్ను నేనెలా పెళ్ళాడగలను?" అన్నాడతను.

"నన్ను బంధించి యెవరో నా శీలాన్ని దోచుకుపోతే బాధ్యత నా దెలా అవుతుంది, సాగర్?" అందామె.

సాగర్ వ్యంగ్యంగా నవ్వాడు.

"పాడయిపోయిన యువతికి భర్త అవడం నా కిష్టం లేదు" అన్నాడతను.

ఆమె సోఫాలోంచి లేచి నిలబడింది.

"సాగర్, యీ లోకంలో నా కెవ్వరూ లేరు. నువ్వే నన్ను అర్థం చేసుకుని, నా వాడిగా వుంటావని ఆశించాను. అదంతా కల్ల అయింది" అందామె.

"మనం అనుకున్నవిధంగా జీవితం సాగదు, రోజా!" అన్నాడతను.

"అది యిప్పుడే తెల్సుకున్నాను. జీవితం యెలా వెళ్తుందో అలాగే వెళ్దాం" అందామె.

అక్కడినించి ఆమె వడివడిగా నడిచి వెళ్ళిపోయింది. సాగర్ ఆమె వెనకనే వచ్చాడు. "రోజా నీ తల్లి నీ కోసం దాచిన బంగారం పోయింది. నీకు బాగా నగలు ఉంటే గాని నా తలిదండ్రులు ఒప్పుకోరు" అన్నాడతను.

ఆమె అతడివైపు హీనంగా చూసింది. "సాగర్! నీకు వెన్నెముక లేదు. ఏదీ నువ్వు ధైర్యంగా చెయ్య లేవు! ఫో! నీ ముఖాన్ని నాకు మళ్ళా చూపించకు!" అరిచిందామె.

సాగర్ అలాగే నిలబడిపోయాడు. ఆమె వేగంగా బయటకు వెళ్ళిపోయింది. ఆమె ఆటోలో యెక్కింది. మరుక్షణంలో ఆటో కదిలింది,

సాగర్ మెల్లిగా పార్కులోంచి బయటకు నడిచాడు.

6

వారం గడిచిపోయింది. రోజా మెల్లిగా ఇన్ స్పెక్టర్ నాయర్ ఆఫీసు గదిలోకి నడిచింది.

"మిస్ రోజా, కూర్చోండి!" అన్నాడతను.

ముఖ్యమంత్రి ఆమెను యింటికెళ్ళి ఓదార్చడం మూలంగా, పత్రికల ప్రచారం వలన ఆమెను చూడగానే ప్రభుత్వ వుద్యోగులు గౌరవించడం ప్రారంభించారు.

"ఇన్ స్పెక్టర్, యేదేనా తెలిసిందా?" అడిగిందామె.

"వాళ్ళు మద్రాసు పట్నంలో యెక్కడో దాక్కుని

వుండాలి. బయటకు పోవడం సాధ్యం కాదు. రైల్వే స్టేషన్లలో, బస్సు డిపోల దగ్గర మా పోలీసులు వున్నారు."

"టూరిస్టు టాక్సీలలో వాళ్ళు పోవచ్చుగా?" ప్రశ్నించిందామె.

"వాటిని కూడా మేం సోదా చేస్తున్నాం."

ఒక కాన్‌స్టేబుల్ టీ తెచ్చి కప్పులను టేబుల్ మీద పెట్టాడు.

"తీసుకోండి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"ఆ నగలు యింకా యెక్కడా అమ్మబడలేదా?"

"మిస్ రోజా, పాన్‌షాపులలోకి రాలేదు. అన్ని పాను షాపులకూ హెచ్చరిక పంపాం. నగల వ్యాపారస్థు లందర్నీ హెచ్చరించాము. కొంతకాలంపాటు వాళ్ళు గమ్మున వుంటారు. తర్వాత మరో యింటిమీదకు దాడి చేస్తారు" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఆమె తృప్తిపడింది.

"మళ్ళా మరో యువతి రేప్ చేయబడుతుందా? ఇన్‌స్పెక్టర్, మీరు అది జరగకుండా ఆపాలి!" అందామె.

"మిస్ రోజా, ఈ ఫైల్లో మరాఠీ ముఠా గురించి యెన్నో వివరాలు వున్నాయి. ఇప్పటికప్పుడే వాళ్ళు అనేక రాష్ట్రాల్లో నూరుదోపిడీలకు పైన సాగించారు. ఆ ముఠాలో 24 మంది వున్నారని తెలుస్తోంది. కాని దాడి చేసినపుడు పదిమంది లోపున వెళ్తారని రిపోర్టుల్లో వుంది. ఈ ముఠాకు నాయకుడు సుబోకర్. అతడు పూనా జైలు లోంచి పారిపోయిన నేరస్థుడు. అతడి ఫోటో మాత్రం వుంది. చూస్తారా?"

ఫైలులోంచి ఒక ఫోటోను తీసి ఇన్‌స్పెక్టర్ ఆమె కిచ్చాడు.

సుళోకర్ మనిషిలా లేడు. కిరాతకుడిలా వున్నాడు. చిన్న కళ్ళు. గుబురుగా పెరిగిన మీసాలు. వెడల్పయిన పెదిమలు.

ఆమె ఫోటోను ఇన్‌స్పెక్టర్‌కి యిచ్చేసింది.

"పూనా జైలు రికార్డులనుంచి యీ ఫోటో మాకు అందింది. ఈ ముఠా మనుషులు యిళ్ళమీదకు దాడి చేసినపుడు తెలుగు, అరవం, హిందీ భాషల్లో మాట్లాడుతారు. వాళ్ళు మరాఠీ భాషలో యెప్పుడూ మాట్లాడరు" అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

"మీరు నాకు చాలా విషయాలు చెప్పారు" అని లేచిందామె.

ఇన్‌స్పెక్టర్ నాయర్ ఆమెకేసి సానుభూతితో చూశాడు.

"ఇటుపైన మీరు యేం చేయదల్చారు?"

"చెప్పలేను. అంతా అగమ్యగోచరంగా వుంది" అందామె.

"బి.ఏ. పూర్తిచేయండి."

"ప్రస్తుత పరిస్థితుల్లో చదవలేను. కాలేజికి వెళ్ళడం వృధా అనిపిస్తోంది."

"బి.ఏ. పూర్తిచేశాక ప్రభుత్వం మీకు యేదో ఉద్యోగం యిస్తుంది" అన్నాడు నాయర్.

ఆమె తీయగా నవ్వింది. బుగ్గలమీద సొట్టలు పడి అదృశ్యమయ్యాయి.

ఇంత అందమైన యువతి జీవితాన్ని ఆ బందిపోటు నాశనం చేశాడు, అనుకున్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్

తనలో తాను.

"ప్రభుత్వం సానుభూతిమీద శాశ్వతంగా బతకడం నా కిష్టంలేదు. విధి నన్ను ఒంటరిదాన్ని చేసింది. అయినా నేను చదువుకున్న యువతిని. ఏదో పని చేసుకొంటూ బతికితే బాగుంటుంది" అందామె.

"గుడ్ లక్!"

అతడికి నమస్కరించి రోజా బయటకు నడిచింది. పేవ మెంటమ్మట వేగంగా అడుగులేసి బస్టేండులో నిల బడింది. పదినిమిషాలు దాటినా బస్సు రాలేదు.

రోడ్డమ్మట పోతున్న కారు ఆగి వెనక్కి వచ్చింది. ఒక యువకుడు ఆమెవంక నవ్వుతూ చూశాడు.

"ఎక్కండి. కావలసినచోట దింపుతాను" అన్నా డతను.

"నేను చాలాదూరం వెళ్ళాలి" అందామె.

"టాంక్ లో కావలసినంత పెట్రోలు వుంది!"

తలుపు తెర్చి ముందుసీటుమీద కూర్చుంది.

తలుపును మూసింది. అతను కారును ముందుకు పోనిచ్చాడు.

రోడ్డమ్మట కారు కదులుతోంది. ఓరగా అతడు ఆమె వైపు చూశాడు.

"మిమ్మల్ని యెక్కడో చూసినట్లు అనిపిస్తోంది" అన్నాడతను.

"బస్టేండులో నిలబడి వున్నప్పుడు చూశారేమో!" అందామె.

"కాదు. మరెక్కడో!"

"జ్ఞాపకం తెచ్చుకోండి."

"మీరు సినిమా స్టారా?"

"అలా కనిపిస్తున్నానా?" యెదురు ప్రశ్న వేసిందామె.

"యూ ఆర్ బ్యూటిఫుల్" అన్నాడతను.

"థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్."

"హోటల్ కెళ్ళి కాఫీ తాగుదామా?"

అతడివైపు ఆమె సూటిగా చూసింది. నల్లగా వున్నాడు. ఖరీదైన దుస్తులు ధరించాడు. చేతికి ఆటోమేటిక్ సీకో వాచ్ వుంది. అతడి వయస్సు 27 లోపున వుండొచ్చు.

"నన్ను హోటల్ కి రమ్మనడంలో మీ ఉద్దేశం యేమిటి?" అడిగిందామె.

"కాఫీ తాగుతూ మీతో కాస్సేపు కబుర్లు చెప్పొచ్చు" అన్నాడతను.

"ఆ కబుర్లు యిక్కడే చెప్పండి వింటాను" అందామె.

అతడు కింగ్ సైజు సిగరెట్ వెలిగించాడు.

పొగ పీల్చివదిలి ఆమెకేసి ఓరగా చూశాడు.

"ఇప్పుడు గుర్తొచ్చింది. మీ ఫోటో పత్రికల్లో చూశాను. వెరీ శాడ్ స్టోరీ! వెంటనే వెళ్ళి ఆ బంది పోటు దొంగలను షూట్ చేయాలనిపించింది" అన్నాడతను.

"ఆ కథ చదివి మీలా యెందరో అలా అనుకొని వుంటారు. కాని వాళ్ళను చంపడం అంత సులువైన పని కాదు. వారం రోజులనుంచి పోలీసులు వాళ్ళకోసం వెతుకుతున్నారు. యెక్కడా వాళ్ళు కనబడలేదు" అందామె.

"దొంగలు సహజంగా జాగ్రత్తపడ్తారు" అన్నా

టతను.

మెల్లిగా అతడామె చెయ్యి పట్టుకున్నాడు.

"ఆ బందిపోటు రాస్కెల్ మీతో అమానుషంగా ప్రవర్తించి వుండాలి. మీరు నాతో స్నేహంగా వుండండి. మనం మహాబలిపురం వెళ్దాం. హాయిగా అక్కడ మనం కాలం గడపొచ్చు. మిమ్మల్ని కాశ్మీర్ కూడా తీసుకువెళ్తాను. నాన్నకు ఎన్నో ఫ్యాక్టరీలు వున్నాయి. చాలా డబ్బుంది."

అతడు ఆగాడు. ఆమె చెయ్యిని మెల్లిగా నిమిరాడు.

"మీకు పెళ్ళయిందా?"

"ఎప్పుడో అయింది. నా భార్య యిల్లు విడిచి బయటకు రాదు. అది చదువుకోలేదు. ఆమె మనకు అడ్డురాదు" అన్నాడతను.

"కారు ఆపండి" అరిచిందామె.

టక్కున బ్రేకు నొక్కాడతను. కిందకు దిగి ఆమె తలుపు మూసింది.

"మీ కోర్కెకు అడ్డువచ్చేది నేను! వెళ్ళండి" అని ఆమె వేగంగా వెళ్ళిపోయింది.

7

ముఖ్యమంత్రి డబ్బు ఆమెకు అందింది. అన్నయ్య రామూ పనిచేసే కంపెనీ ఆమెకు ఐదువేలు యిచ్చింది. దానధర్మాలు చేసే కొన్ని సంస్థలనుంచి ఆమెకు యిరవై వేలు వచ్చింది.

రాజాజీ నగర్‌లో వున్న ఒక ఫ్లాట్‌కి రోజా మారిపోయింది. కొంత డబ్బును తన సేవింగ్స్ బ్యాంక్ అకౌంటులో వుంచుకుని తతిమ్మా డబ్బును బ్యాంక్‌లో వడ్డీకి

డిపాజిట్ చేసింది.

రామ్‌లాల్ బట్టల షాపులో ఆమె ఉద్యోగానికి చేరింది. నాలుగు రోజులు పనిచేసి ఆ ఉద్యోగం మానేసింది. మరో ఇంజనీరింగ్ కంపెనీలో గుమస్తాగా చేరింది.

వారానికి ఐదురోజులు మాత్రం ఆమె పనిచేయాలి. శని, ఆదివారాలు శెలవురోజులు. ఈ ఉద్యోగం ఆమెకు నచ్చింది. కంపెనీ యజమాని కేమ్‌చంద్ 60 యేళ్ళ వృద్ధుడు.

తనకంతగా పనివుండేదికాదు. బిల్లులు రాయడం, వాటిని లెడ్జరులో యెక్కించడం!

పొద్దుటే వెళ్ళి రోజా కరాటే నేర్చుకోడం ప్రారంభించింది. శనివారం నాడు రైఫిల్ క్లబ్‌కి వెళ్ళి ఆమె షూటింగ్ నేర్చుకునేది.

ఈనాటి ప్రపంచంలో బ్రతకడానికి యీ విద్యలన్నీ రావాలి. షూటింగ్ నేర్చుకునే సమయంలో ఆమెకు రామ్‌తో పరిచయమైంది.

రామ్ వయస్సు యిరవై ఆరు వుంటుంది. పొడుగ్గా, సన్నగా వుంటాడతను. మోటర్ బైక్ మీద క్లబ్‌కి వచ్చి వెళ్తూవుంటాడు.

ఒకరోజున రామ్, రోజా పక్కపక్కనే నిలబడి టార్గెట్ వైపు షూట్ చేశారు. అతడి షూటింగ్ చూసి ఆమె నవ్వాపుకోలేకపోయింది.

ఆమెను యేమీ అనలేక అతడు షూటింగ్ మాని దూరంగా వెళ్ళి ఒక చెట్టుకింద నిలబడ్డాడు.

అలా అతడు వెళ్ళిపోయినందుకు ఆమె లోలోపల బాధపడింది. తర్వాత చెట్టుకిందకు ఆమె నడిచింది.

"నవ్వినందుకు మీరు నన్ను క్షమించండి!" అందామె.

"ఆడవాళ్ళకు నేను చులకనై పోయాను!" అన్నాడతను.

"మీరు అలా అనుకోకండి. నేనెవర్నీ చులకనగా చూడను. షూట్ చేయగానే మీరు వెనక్కి వంగడం చూస్తే నాకు నవ్వొచ్చింది. వయస్సులో చిన్నదాన్ని అవడంవలన నవ్వును ఆపుకోలేక పోయాను!"

"మీరు నవ్వితే బాగుంటుందిలెండి!" అన్నాడతను.

అతడివంక ఆమె నవ్వుతూ చూసింది. రామ్‌లో ఏదో అమాయకత్వం వుంది. అది ఎదుటి వాళ్ళను బాగా ఆకర్షిస్తుంది.

"నా రహస్యం మీకు తెలిసి నవ్వుతున్నారనుకున్నాను" అన్నాడు రామ్.

"ఏమిటా రహస్యం?"

"తెలుసుకోడం మంచిదికాదులెండి!"

"అదేదో తెలిస్తేగాని నాకు నిద్రపట్టదు. చెప్పండి. నేనెవ్వరికీ చెప్పను" అందామె.

"దాన్ని గురించి మీరు వినకూడదు."

"చెవులు మూసుకున్నాను చెప్పండి" అందామె నవ్వుతూ.

"మీ దగ్గర రహస్యాలు దాచడం కష్టం. ఆరునెలల క్రితం నాకు పెళ్ళయింది. పెళ్ళయిన మూడునెలలకు నా భార్య నన్ను వదిలేసి వెళ్ళిపోయింది."

ఆశ్చర్యంగా అతడివైపు చూసింది రోజా.

"ఎందువలన?"

"నాలో యే లోపం లేదు. నేనామెను ఎంతో బాగా చూసేవాడిని. ఆమె మరెవర్నో ప్రేమించిందట. అతడు

లేకుండా ఆమె జీవించలేదట!"

"ఎవరతను?"

"లేడీస్ టైలర్ కామరాజు. అతడామెకు జాకెట్లు కుట్టేవాడు. కొలతలు స్వయంగా తీసుకోనిచ్చేదామె. అలా యిద్దరికీ స్నేహమయింది. పెళ్ళికిముందే ఆమె కామరాజుకు తన సర్వస్వాన్నీ ఇచ్చేసిందట."

"ఆమె మిమ్మల్ని యెందుకు పెళ్ళాడింది?"

"తల్లిదండ్రులు నోరు నొక్కి పెళ్ళిచేశారంటుంది. కామరాజు శరీరం తనకిచ్చే ఆనందాన్ని మరెవరూ తనకు యివ్వలేరంటుంది."

"మీరు ఏం చేయదల్చారు?"

"డైవర్సుకోసం అప్లయిచేయాలి. అదే మంచిదని ఆమె సలహా. ఆమె కామరాజును పెళ్ళాడుతుంది."

"మీరు మరేమీ అనుకోకపోతే ఆమె ఎక్కడుందో చెప్పండి. నేనొకసారి ఆమెతో మాట్లాడతాను" అంది రోజా.

"ఆమె పుట్టింట్లో వుంటోంది. వెళ్ళి కామరాజును కలుసుకుంటూ వుంటుంది. ఆమెతో మీరు మాట్లాడ్డం వేస్టు ఆఫ్ టైమ్. మీరేం చెప్పినా ఆమె వినే స్థితిలో లేదు. కామరాజు తప్ప మరెవ్వరూ ఆమె కళ్ళకు కనబడ్డంలేదు" అన్నాడతను.

కొంతసేపు యిద్దరూ మౌనంగా వున్నారు.

"కాంటీన్‌కి వెళ్ళి కాఫీ తాగుదాం, రండి" అన్నాడతను.

ఇద్దరూ క్లబ్ కాంటీన్‌కు వెళ్ళారు. పక్క పక్కనే కుర్చీలో కూర్చున్నారు. రామ్ స్వీట్స్, దోశలు కాఫీ ఆర్డరిచ్చాడు.

ఇద్దరూ జాంగ్రీ తిన్నారు. వేడిగా వచ్చిన దోసెలుతిని కాఫీ తాగారు.

"మీరు ఏం చేస్తున్నారు?" అడిగిందామె.

"నేను బి.యీ. పాసయ్యాను. ఒక కంపెనీలో ఇంజనీర్ గా వున్నాను."

రామ్ బిల్లు చెల్లించాడు. ఇద్దరూ బయటకు నడిచారు. చీకటిపడింది. లైట్లు వెల్గుతున్నాయి.

"మీరు నాతో రండి. మీ యింటిముందు దింపేస్తాను" అన్నాడతను.

అతడు మోటర్ బైక్ ని స్టార్ట్ చేసి ఎక్కాడు. ఆమె వెనకనే కూర్చుంది. అతడు మోటర్ బైక్ ని పోనిచ్చాడు.

రామ్ జాగ్రత్తగా మోటర్ బైక్ ని నడుపుతాడని ఆమె గ్రహించింది.

"బీచ్ కి వెళ్దామా?" అడిగాడతను.

"ఎక్కువసేపు కూర్చోవద్దు" అందామె.

"మీ యిష్టప్రకారం చేద్దాం" అన్నాడు రామ్.

8

మోటర్ బైక్ ను అతడు బీచ్ లోపల రోడ్డుమీద ఆపాడు. ఇద్దరూ కిందకు దిగారు.

ఇసుకలో యిద్దరూ సముద్రంవైపు నడిచారు. సముద్ర కెరటాలు హోరు చేస్తూ ముందుకొచ్చి, నురగలు కక్కుతూ, వెనక్కుపోతున్నాయి.

ఒక పడవ పక్కనే యిద్దరూ కూర్చున్నారు. రామ్ ఆమె వంక నవ్వుతూ చూశాడు.

"మిమ్మల్ని చూస్తూంటే నాకు ఆనందంగా వుంది. నాకు సంభవించిన అనుభవం మూలంగా నాలో నాకు నమ్మకం పోయింది. గత మూడు నెలల నుంచీ పిచ్చాడిలా

మోటర్ సైకిల్ మీద తిరుగుతున్నాను. ఒక టైలర్ కోసం నా భార్య నన్ను వదిలి వెళ్ళిపోడం మానని గాయంగా పరిణమించింది. నాలో యేదో లోపం వుందని కొట్టుకు చచ్చేవాడిని."

అతడు ఆగాడు. సముద్రంవైపు చూశాడు. పెద్ద కెరటం దూసుకువచ్చింది. వాళ్ళు కూర్చున్న చోటుకు నీళ్ళు పాకుతూ వచ్చాయి. ఇద్దరూ కొంచెం వెనక్కి జరిగారు.

"మీ మూలంగా నామీద నాకు నమ్మకం ఏర్పడు తోంది" అన్నాడతను అమాయకంగా.

"మీలో యే లోపమూ లేదు. ఏదో లోపముందని వూహించుకోకండి. ధైర్యంగా వుండండి. మీ జీవితం బాగుపడుతుంది" అందామె.

"నా ఫ్లాట్ లో ఒంటరిగా వుండలేకపోతున్నాను."

"మీకెవ్వరూ లేరా?"

"ఇద్దరు అన్నలున్నారు. పెద్దన్నయ్య నాగ్‌పూర్ లో వున్నాడు. రెండో అన్నయ్య హైద్రాబాద్ లో వున్నాడు. అక్కయ్య కలకత్తాలో వుంది. అమ్మ యిక్కడకూ అక్కడకూ తిరుగుతూ వుంటుంది. నేను యిక్కడ ఒంటరిగా వుంటున్నాను."

"మీరు షూటింగ్ ఎందుకు నేర్చుకుంటున్నారు?" ప్రశ్నించిందామె.

"నిజం చెప్పనా?"

"చెప్పండి."

"జీవితంలో నాకు విరక్తి పుట్టుకొచ్చింది. నాకు మంచి జీతం వస్తోంది. అన్నీ వున్నాయి. కాని జీవితంలో నాకు ఆనందంలేదు. షూటింగ్ నేర్చుకున్నాక

యెప్పుడో ఒకనాడు పిస్టల్ని నా నుదురుపైపు తిప్పి కాల్చి నన్ను నేను చంపుకోవాలని నా ఆశ!"

"నా కథవింటే నీకెలా యింకా బతికున్నావా అని మీరు అంటారేమో!" అందామె.

"చెప్పండి! మీరు యేదీ నానుంచి దాచకూడదు!" అన్నాడతను.

"కొన్ని వారాల క్రితం బందిపోటు దొంగలు అక్బాయి నగర్ సమీపంలో వున్న ఒక యింటిమీదకు దాడి చేశారు. ఆ దాడిలో తల్లీ, కొడుకూ మరణించారు. చెల్లెల్ని ఒక బందిపోటు చెరచి వదిలేశాడు గుర్తుందా?"

"బాగా గుర్తుంది."

"ఆ చెల్లెల్ని నేనే. పేరు రోజా."

"నా పేరు రామ్" అన్నాడతను.

"ఇంతవరకూ మన పేర్లు తెలియకుండా యెన్నో విషయాలు మాట్లాడుకున్నాం" అందామె.

"మిస్ రోజా, మీరు బాగా నష్టపోయారు. మీ కథ విని నేను చాలా బాధపడ్తున్నాను. మీరు ధైర్యం తెచ్చుకోండి. ఏ యువకుడినో పెళ్లాడితే మీ జీవితం బాగుపడ్తుంది" అన్నాడతను.

ఆమె నవ్వింది.

"శీలం చెడిన యువతిని యెవరు పెళ్ళాడ్తారు?" అందామె.

"ఈ లోకంలో మరెందరు వున్నారో చెప్పలేను, కాని నేను పెళ్లాడ్తాను."

"ఒక బందిపోటు నన్ను చెరచిన విషయం మిమ్మల్ని బాధిస్తూ వుంటుంది!" అందామె.

"నేనలా బాధపడను. బలవంతంగా ఓ వ్యక్తి మీ

నుంచి యేదో తీసుకోటానికీ, యిష్టంగా మీకివ్వడానికీ తేడా వుంది. మొదటి దానిలో మీ బాధ్యత లేదు మీ తప్పు లేదు!" అన్నాడతను.

"చెప్పడం సులువు, చేసి చూపించడం కష్టం!" అందామె.

"నేను చేసి చూపించగలను" అన్నాడు రామ్.

తటాలున ఆమె అతడి చెయ్యి పట్టుకుని నిమిరింది.

"మీలో ఒక గొప్ప మనిషిని నేను చూస్తున్నాను" అందామె.

"మిస్ రోజా, క్రూరమృగాల మధ్య మసలి ప్రాణంతో మీరు బయటపడ్డారు. బందిపోటు దొంగలు అడవి జంతువుల్లాంటివారు. మీ ధైర్యాన్ని మెచ్చుకుంటున్నాను" అన్నాడతను.

9

ఇన్‌స్పెక్టర్ నాయర్ వైపు ఆమె నవ్వుతూ చూసింది.

"సుబోకర్ ఫోటోకి కాపీలు తీయించాను. మీ ఫైల్లో వున్నదంతా జాగ్రత్తగా చదివాను. సుబోకర్ రోజా రమ్ తాగుతాడన్న విషయం నాకు వుపయోగపడుతుంది" అందామె.

ఇన్‌స్పెక్టర్ నాయర్ ఆమెకేసి చూశాడు.

"మిస్ రోజా, వాళ్ళకోసం మీరు వేటాడ్డం ప్రమాదకరం. సుబోకర్ కిరాతకుడు. ఇద్దర్ని చంపి, హంతకుడిగా అతడు పూనా జైల్లో పడ్డాడు. ఎలాగో బయటపడగలిగాడు. శత్రువులను అతడు నాశనం చేస్తాడు!"

"ఇన్‌స్పెక్టర్, ఒకప్పుడు యింటిపట్టున పడుండే యువతిని. అనుభవం నన్ను మార్చింది. నా కంతో

ధైర్యాన్ని చేకూర్చింది. నేను కరాటే నేర్చుకున్నాను. నా దగ్గర పిస్టల్ వుంది. నన్ను నేను కాపాడుకోగలను. ఏదైనా అవసరమైతే మీరున్నారు" అందామె.

"గుడ్ లక్!" అన్నాడు ఇన్‌స్పెక్టర్ వాయర్.

ఆమె బయటకు నడిచింది. మోటర్ బైక్ పక్కనే నిలబడి వున్నాడు రామ్.

"పద" అందామె.

"ఎక్కడి కెళ్దాం?"

"ప్రతి వైన్ షాపుకీ మనం వెళ్లాలి."

"థ్రిల్లింగ్!" అన్నాడతను.

అతడు మోటార్ బైక్‌ని పోనిచ్చాడు. వెనకనే రోజా కూర్చుని వుంది.

రాధికా వైన్స్ ముందు మోటారు బైక్ ఆగింది.

రోజా షాపు ముందుకు నడిచింది. షాపు మేనేజర్కి ఒక ఫోటోను యిచ్చింది.

"ఇతను రోజూ రమ్ తాగుతాడు. రమ్ కొనడానికి యిక్కడకు రావచ్చు. వస్తే గుర్తించండి. నేను రోజూ వస్తాను. నాతో మీరు చెప్పొచ్చు" అందామె.

"ఎవరితను? నేరస్థుడా?" అడిగాడు మేనేజర్.

"ఇతను నా బావ. అక్కయ్యను వదిలి యిక్కడకు వచ్చేశాడు. నాకు సహాయపడండి" అందామె.

"అలాగే చేస్తానమ్మా" అన్నాడు మేనేజర్.

అదే విధంగా 200 వందల షాపులకు వెళ్ళి ఆమె ఫోటోలు యిచ్చింది.

రాత్రి పదింటికి ఆమె గదిముందు రామ్ మోటర్ బైక్‌ని ఆపాడు. ఆమె దిగింది. అలసటతో కిందకు ఒరిగిపోయింది.

రామ్ తాళం తెర్చాడు. ఆమెను తీసుకెళ్ళి పరుపు మీద పడుకోబెట్టాడు.

ఆమె నీరసంగా అతడివైపు చూసింది.

ఫ్లాస్కు తీసుకుని అతడు బయటకు పరుగెత్తాడు. కాస్సేపట్లో తిరిగివచ్చాడు.

వేడి మాల్టోవా గ్లాసులో ఆమె కిచ్చాడు. ఆమె మెల్లిగా తాగింది.

"రామ్ నీకు చాలా శ్రమ కలిగిస్తున్నాను" అందామె.

"నీకోసం ఏం చేసినా నాకు శ్రమగా కనిపించదు!" అన్నాడతను.

"వంట చేస్తాను. నువ్వు యిక్కడే భోజనం చేయాలి" అందామె.

"ఇద్దరం వంట చేద్దాం" అన్నాడతను.

"నీకు వంట తెలుసా?" అడిగిందామె.

"చిన్నప్పుడే నేర్చుకున్నాను. రోజూ నేను వండుకు తింటున్నాను" అన్నాడతను.

"యూ ఆర్ గ్రేట్" అందామె.

10

నుంగంబాకంలో వున్న మురుగన్ వైన్స్‌షాపు ముందు మోటర్ బైక్ ఆగింది.

ఆమె మేనేజర్‌తో మాట్లాడింది. "నిన్న ఒకతను వచ్చి ఐదు ఫుల్ బాటిల్స్ రమ్ కొన్నాడు. అతడు మీరిచ్చిన ఫోటోలోని మనిషిలాగే వున్నాడు" అన్నాడు మేనేజర్.

"అతడు మళ్ళా రావచ్చు" అందామె.

"రోజు విడిచి రోజు వస్తూ వుంటాడతను."

"రేపు యిక్కడ వుంటాను నేను" అందామె.

"అతడికి అనుమానం రాకుండా చూడండి. అనుమానం వస్తే మా వ్యాపారం దెబ్బతింటుంది" అన్నాడు మేనేజర్.

"డోంట్ బాదర్" అందామె.

మర్నాడు పొద్దుటే యెనిమిదింటికి వైన్ షాపు తెరిచారు. రామ్, రోజా అక్కడకు వెళ్ళారు. వైన్ షాపు సమీపంలో వాళ్ళు నిలబడ్డారు.

గంటలు దొర్లిపోయాయి. పన్నెండు దాటింది. యెవ్వరూ రాలేదు. మూడు దాటింది. టీ తాగి బన్నులు తిని వాళ్ళిద్దరూ అక్కడే కాపలా వున్నారు.

నాలుగున్నరకు ఒక ఆటో షాపుముందు ఆగింది. అతడు దిగాడు. ఐదు రమ్ బాటిల్స్ కొన్నాడు.

సందేహంలేదు. అతడే సుధాకర్!

అతడి పక్కన మరెవరో వున్నారు.

సదాకర్ పంచ కట్టుకున్నాడు. చొక్కా మీద కోటు ధరించాడు.

రోజా పక్కనున్న రామ్ వైపు చూసింది.

"ఆ ఆటో యెక్కడికి వెళ్తుందో నువ్వు కనుక్కో!" అందామె.

సుధాకర్ కూడా వున్న మనిషి పెద్ద పాకెట్ ను ఆటోలో పెట్టాడు. ఇద్దరూ కూర్చున్నారు. ఆటో వెనక్కు తిరిగి వెళ్ళిపోయింది.

రామ్ ఆటో వెనకనే తన మోటర్ బైక్ మీద వెళ్ళాడు.

రోజా వైన్ షాపు ప్రాంతంలో తిరుగుతూ వుండి పోయింది. గంట తర్వాత రామ్ తిరిగివచ్చాడు.

"ఇల్లును చూశాను" అన్నాడతను.

"ఇల్లు ఎక్కడుంది?"

"రామకృష్ణ నగర్ లో."

"చాలా దూరం" అందామె.

"ఇంత దూరం వచ్చి అతడు రమ్ బాటిల్సు కొంటున్నాడు" అన్నాడు రామ్.

"రామ్, మనం రేపు ఆ యింటికి వెళ్ళాలి" అందామె.

"వెళ్ళి ఏం చెయ్యాలి?"

"ప్రస్తుతం నేను చెప్పలేను. నేను ఆలోచించాలి. తర్వాత చెప్తాను" అందామె.

రామ్ ఆమె చెయ్యి పట్టుకొన్నాడు.

"మళ్ళా నీకు యేదేనా ప్రమాదం సంభవిస్తే నేను బతికుండను" అన్నాడతను.

"ఆలోచించే చేద్దాం" అందామె.

11

చిన్న యింటిముందు మారుతీ కారు ఆగింది. ఒక యువతి కార్లోంచి దిగింది. ఒక యువకుడు స్టీరింగ్ వీల్ వెనక కూర్చుని వున్నాడు.

ఆమె యింటి ముందుకు వెళ్ళి తలుపును తట్టింది. తలుపు తెరవబడింది.

సుధాకర్ ఆమెవైపు సూటిగా చూశాడు. ఆమె అందంగా వుంది. ఆమె మెళ్ళో వున్న నగలను చూసి అతడు ఆశ్చర్యపోయాడు.

వాటి విలువ కొన్ని లక్షలు వుండొచ్చు!

"ఏం కావాలి?" అడిగాడతను మరాఠీలో.

"రామలింగంగారి యిల్లు యిదేనా?" అందామె.

"ఆ పేరుతో యిక్కడెవరూ లేరు" అన్నాడతను.

"సారీ!" అని ఆమె వెళ్ళిపోయింది.

సుభాకర్ వెనుక నున్న తన సహచరుడు వంక చూశాడు.

"ఆమెను వెంటాడు. ఆమె యిల్లు యెక్కడుందో కనుక్కో" అన్నాడతను.

"యస్, బాస్!" అని అతడు బయటకు పరుగెత్తాడు.

మారుతీ కారు అప్పుడే కదుల్తోంది. మోపెడ్ మీద అతడు కారు వెనకనే వెళ్ళాడు. అరగంటపైన కారు వెళ్తూనే వుంది.

రామానగర్ కి సమీపంలో ఏకాంతంగా వున్న ఒక యింటి ముందు కారు ఆగింది.

మోపెడ్‌లో వెంటాడే వ్యక్తి అంతా గుర్తించాడు. మోపెడ్‌ని కారు పక్కనుంచి స్పీడుగా పోనిచ్చాడు.

అరగంటలో మోపెడ్ యిల్లు చేరుకుంది.

అతడు లోపలకు వెళ్ళాడు.

సుభాకర్ రమ్ తాగుతున్నాడు.

"బాస్, ఆమె యిల్లు మారుమూల నుంది. సమీపంలో యిళ్ళు లేవు" అన్నాడతను.

"గుడ్!" అన్నాడు సుభాకర్.

"అంత డబున్నవాళ్ళు ఆ మారుమూలన వుండడం విచిత్రంగా వుంది" అన్నాడతను.

"పెద్ద యిళ్ళలో వుంటే ఇన్‌కమ్‌టాక్సువాళ్ళు దాడి చేస్తారు. అందుకని అటువంటి చిన్న యిళ్ళలో వాళ్ళు వుంటారు" అన్నాడు సుభాకర్.

సుభాకర్ కి యెదురుగా యిరవైమంది కూర్చుని వున్నారు. గ్లాసులోని రమ్‌ని తాగి అతడు వాళ్ళవంక

చూశాడు.

"ఇంతవరకూ విశ్రాంతి తీసుకున్నాం. రేపు మనం ఆ యింటిమీద దాడి చేద్దాం. ఆ నగలన్నీ తీసుకొని మరో రాష్ట్రానికి వెళ్ళిపోదాం" అన్నాడతను.

"రెడీ బాస్!" అన్నాడొక యువకుడు.

"నాగూ, అమ్మాయిల వెనకపడొద్దని నిన్ను హెచ్చరిస్తున్నాను. క్రితంసారి ఆ అమ్మాయిని రేప్ చేశావు. అలా మళ్ళా జరగకూడదు. మనకు కావలసింది డబ్బు, ఆడవాళ్ళ శరీరాలు కాదు" అన్నాడతను.

"ఇకపైన చెయ్యను" అన్నాడు నాగూ.

"ఏం చెయ్యాలో రేపు మీకు వివరంగా చెప్తాను" అన్నాడు సుధాకర్.

12

రాత్రి పన్నెండు దాటింది. ముందు తలుపును కర్రలతో ఎవరో గట్టిగా కొడుతున్నారు.

ఆమె లేచింది. పక్కనున్న రామ్‌ని లేపింది. పరుగెత్తుకెళ్ళి టెలిఫోన్ రిసీవర్ ఎత్తింది. వైర్లు కత్తిరించబడ్డాయని ఆమె గ్రహించింది.

కిటికీలోంచి సమీపంలో వున్న రామానగర్ వైపు చూసింది. ఎదురుగా వున్న యింటి గదిలో లైటు వెల్గుతోంది!

డాక్టర్ కిషన్ యింకా నిద్రపోలేదు. తను కోరినట్లు మెలుకువగానే వున్నాడు.

టార్చి ఆన్ చేసి ఆమె డాక్టర్ కిషన్‌కి లైట్ సిగ్నల్ పంపింది. అటువైపు నుంచి లైట్ సిగ్నల్ ఆమెకొచ్చింది.

డాక్టర్ కిషన్ తన సిగ్నల్‌ను అందుకొన్నాడు.

తర్వాత చేయవలసినదంతా అతడు చేస్తాడు.

తలుపు పగులుతోంది. రామ్ రోజా పిస్టళ్ళను చేతి లోకి తీసుకొన్నారు.

"వెనక తలుపు తెరువు!" అందామె.

రామ్ తెర్చాడు. ఎదురుగా ఒక మాస్కు మనిషి నిలబడి వున్నాడు.

అతడివైపు ఆమె రెండుసార్లు షూట్ చేసింది.

మాస్కు మనిషి భయపడ్తూ వెనక్కు పడ్డాడు.

"చేతులెత్తు!" అర్చిందామె.

చేతులు యెత్తి అతడు నిలబడ్డాడు.

"మాస్కు తీసేయి!" అందామె.

అతను మాస్కును తీసేశాడు.

అతడి ముఖంవైపు ఆమె లైటు కాంతిలో చూసింది.

అతడే! ఆనాడు తనని రేప్ చేసింది అతనే! ఆ నాడు అర చీకటిలో చూసిన అతడిముఖం ఆమెకు బాగా గుర్తుంది.

"ఎంతమంది యువతులను పాడుచేశావు?" అర్చిందామె.

అతను మాట్లాడలేదు.

"డర్టీ రాస్కెల్, నా అన్నను చంపావు! నన్ను బలాత్కరించావు అందుకు శిక్ష అనుభవించు!" అర్చిందామె.

ఆరుసార్లు అతడివంక షూట్ చేసింది. బుల్లెట్లు అతడి శరీరంలోకి జొచ్చుకుపోయాయి. రక్తంమడుగులో అతడు కిందపడ్డాడు.

రామ్, రోజా ముందు తలుపువైపు వెళ్ళారు. తలుపు విరిగి కిందపడింది.

అటువైపున్న వాళ్ళవైపు ఆమె రెండుసార్లు షూట్ చేసింది.

గాయపడి యిద్దరు నేలకూలారు. తతిమ్మావాళ్ళు వెనక్కు పరుగుత్తారు.

రామ్, రోజా బయటకు దూకారు.

ఇంటి ముందున్న ఐదారుగురు మనుషులు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు.

రామ్ పిస్టల్ భయంకరంగా మ్రోగింది.

“కదిలితే చస్తారు! చేతులెత్తి నిలబడండి!” అరిచింది రోజా.

ఐదుగురూ మాస్కులు ధరించారు.

“మాస్కులు తీసేయండి” అరిచిందామె. వాళ్ళు కదల్లేదు. రోజా పిస్టల్ పేలింది. భయంతో వాళ్ళు మాస్కులను తీసేశారు.

వాళ్ళ మధ్యనున్న సుబోకర్ వంక ఆమె సూటిగా చూసింది.

“నువ్వు యిక్కడికొస్తావని నాకు తెలుసు. నిన్ను యిక్కడకు రప్పించడానికే అన్ని నగలతో నీ యింటికొచ్చాను. మారుమూల నున్న ఈ యిల్లు తీసుకున్నాను. నిన్ను బోనులోకి నడిపించాను” అరిచిందామె.

తటాలున పోలీసుజీపు వచ్చి యింటిముందు ఆగింది. ఇన్‌స్పెక్టర్ నాయర్, కానిస్టేబుల్స్‌తో కిందకు దిగాడు.

“ఇన్‌స్పెక్టర్, సుబోకర్‌నీ, అతడి సహచరులనూ అరెస్టు చేయండి! మా ప్రాణాలు రక్షించుకోవడం కోసం కొందర్ని మేం షూట్ చేసి చంపవలసి వచ్చింది” అంది రోజా.

"మిస్ రోజా, డోంట్ బాదర్! వాళ్ళను చంపక పోతే, వాళ్ళు మిమ్మల్ని చంపుతారు" అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

"యూ ఆర్ రైట్" అన్నాడు రామ్.

బందిపోటు దొంగల చేతులకు ఇన్‌స్పెక్టర్ నాయర్ బేడీలు వేశాడు.

ముందు గుమ్మం ముందు పడున్న యిద్దర్నీ ఇన్‌స్పెక్టర్ పరీక్షించి వెనక్కి వెళ్ళాడు. అక్కడ పడున్న మనిషిని చూశాడు.

"మిస్ రోజా, కంగ్రాట్యులేషన్స్! మీ మూలంగా సుభోకర్ మరాఠీ ముఠా మాకు పట్టుబడింది" అన్నాడు ఇన్‌స్పెక్టర్ నాయర్.

రామ్, రోజా నిద్ర పోయేసరికి మూడు దాటింది.

"ఇంకా యిక్కడెందుకు? పోదాం నా ఫ్లాట్‌కి" అన్నాడు రామ్.

"ఇవాళ యిక్కడే పడుకుని పొద్దుటే పోదాం" అందామె.

"నీ కోర్కెలు తీర్చడమంటే నా కెంతో సరదా" అన్నాడు రామ్ ఆప్యాయంగా.

—:అ యి పో యిం ది:—